# రూతు గ్రంథము



T. P. వరప్రసాద రెడ్డి

# రూతు గ్రంథము

రచయిత :

**టి.పి. వరప్రసాదరెడ్డి,** *B.E.,*

ప్రచురణకర్త :

**పి. అబ్రహాము,** *Rtd. M.R.O.*

డోర్ నెం. 13/285, రెవిన్యూ కాలనీ,

**అనంతపూర్ - 515 001**

ఫోన్ : 77493, 77551.

ప్రథమ ముద్రణ : జూలై - 2002

2000 ప్రతులు

**వెల : రూ. 10-00**

*No part of our publications may be reprinted without our written permission*

Designed & Type Setting : **Quality Graphics,**
10/1 Arundelpet, GUNTUR. Ph : 643743

Printed at : **DonBosco Hi-Tech Printing Press,**
GUNTUR. Ph : 350832.

# విషయసూచిక


| అధ్యాయము | పేజి నెం. |
|---|---|
| 1. పరిచయము | |
| 2. రూతుగ్రంథ అధ్యాయాల విభజన | 5 |
| 3. గ్రంథమునందలి పేర్లు వాటి అర్థములు | 6 |
| 4. రూతు మొదటి అధ్యాయము | 8 |
| 5. రూతు రెండవ అధ్యాయము | 19 |
| 6. రూతు మూడవ అధ్యాయము | 33 |
| 7. రూతు నాలుగవ అధ్యాయము | 38 |

# పరిచయము

ఆంధ్రలో ఉన్న మన అసెంబ్లీలలో మన సోదరులు టి.పి.వరప్రసాద రెడ్డిగారిని ఎరుగనివారు సామాన్యముగా ఉండరు. అందునుబట్టి వీరిని చదువరులకు పరిచయము చేయుట అనవసరమని నాకు తోచుచున్నది. వీరి రచనలలో రూతు గ్రంథము నందలి విషయములపై వ్రాసిన ఈ దైవధ్యానములు మూడవది. మొదటిది మన ప్రాంతములలో బ్రదరన్ అసెంబ్లీలు ఎలా ప్రారంభమై నేటి వరకు కొనసాగినవో, రెండవది ఆది నుండి మన తరము వరకు జరిగిన క్రీస్తు సంఘ చరిత్ర.

వీరి ప్రసంగములవలెనే పరిశుద్ధ గ్రంథమందలి లేఖన భాగములను వ్యాఖ్యానించినపుడు ప్రసంగములను వినువారుగాని పుస్తకములను చదువువారు గాని ఆయా అంశములను సులభసాధ్యముగా జ్ఞాపక ముంచుకొనుటకు వీలుగా ఈ రూతు గ్రంథమందున్న నాల్గు అధ్యాయములు మాత్రమే గాక అందున్న వచనములతో సహా క్రమబద్ధముగా విభజించి అంశములను వ్రాసిరి. అయితే వీరి ప్రసంగములను బోలి దీర్ఘవ్యాసములు గాని ప్రసంగములు గాని లేక క్లుప్తముగా ఆయా లేఖన భాగములపై కొన్ని తలంపులు చదువరులు యెదుటపెట్టి వాటిని వారు నెమరువేసికొని వారే దేవుని ఆత్మ సహాయముతో ఇంకా లోతుగా దైవధ్యానము చేసికొనుటకు వీలుగా ఉంచిరి. "ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులలో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము " అన్నమాట ప్రకారము పాత నిబంధనలోని ఈ చరిత్రను క్రొత్తనిబంధనలో వెల్లడియైన యేసుక్రీస్తు ద్వారా వచ్చిన మన రక్షణ, ప్రభువును విశ్వసించిన వారి వివిధ అనుభవములు, లోటుపాటులు చివరకు క్రీస్తు ద్వారా మనకు లభించిన సౌభాగ్యములు వాక్యమునాధారము చేయుచు చక్కగా సరిపోల్చిరి. వృద్ధుడనైన నేను కొన్ని నూతన అంశములు తాజాగా నేర్చుకొంటిని. ప్రభువు ఈ చిన్న పుస్తకమును అనేకులకు ఆశీర్వాదకరముగా నుండునట్లును, ప్రభువు వీరిని, వీరి సతీమణిని, సంతానమును ఆశీర్వదించి ఆశీర్వాదకరముగా ఉండునట్లు దీవించుడని మన దేవునికి నేను చేయు ప్రార్థన.

అనంతపురము

07-07-2002

— జి.యస్. జోసఫ్.

# రూతు గ్రంథ అధ్యాయాల విభజన

1. అధ్యాయము - వచనముల విభజన (5+5+4+4+4) = 22వ

1 - 5వ మోయాబులో నయోమి - రూతు

6 - 22వ - బెత్లెహేము చేరిన నయోమి రూతు.

6-10వ - మనస్సు కుదిరిన నయోమి.

11-14వ - మనస్సు కుదరని ఓర్పా.

15-18వ - మనసు కుదిరిన రూతు.

19-22వ - మాటలు మారిన నయోమి - రూతులు.

2. అధ్యాయము - వచనముల విభజన - 7+9+7=23వ.

1-7వ : (ఎ) 1-3వ → రూతు - నయోమిల సంభాషణ.

(బి) 4-7వ → బోయజు - పనివారల సంభాషణ.

8-16వ : (సి) 8-14 → బోయజు రూతుల సంభాషణ.

(డి) 15-16 → బోయజు రూతు విషయమై పనివారికాజ్ఞాపించుట

17-23వ : → రూతు - నయోమిల సంభాషణ.

3. అధ్యాయము - వచనముల విభజన (9+9) 4+5+5+4 = 18వ

1-9వ : → తూర్పార బట్టించు బోయజు

(ఎ) 1-4వ → రూతును ఆజ్ఞాపించిన నయోమి.

(బి) 5-9వ → రూతు నెరవేర్చుట

10-18వ → తీర్పు తీర్చిన బోయజు.

(సి) 10-14వ → బోయజు తీర్పు

(డి) 15-18వ → రూతు పొందిన ఫలము

4. అధ్యాయము - వచనముల విభజన 6+6+5+4 = 21 వ

| | | |
|---|---|---|
| 1-6వ | → | విమోచించలేని బంధువుడు |
| 7-12వ | → | విమోచించిన బంధువుడు |
| 18-17వ | → | వివాహమాడిన బోయజు |
| 18-21వ | → | విమోచకుని వంశావళిలో రూతును చేర్చిన బోయజు |
| గ్రంథకర్త | → | సమూయేలు |
| కాలము | → | న్యాయాధిపతుల కాలము<br>1200 బి.సి. - 1100 - 1000 |

## గ్రంథమునందలి పేర్లు వాటి అర్థములు

| పేరు | | అర్థము |
|---|---|---|
| 1. ఎలిమెలెకు | - | దేవుడు నా రాజు |
| 2. నయోమి | - | మధురము |
| 3. మహ్లోను | - | వ్యాధి, రోగము |
| 4. రూతు | - | సంతృప్తినొందినది, సౌందర్యము, స్నేహము |
| 5. ఓర్పా | - | మెడ, లేక జూలు |
| 6. బోయజు | - | భాగ్యవంతుడు - బలవంతుడు |
| 7. బెత్లెహేము | - | రొట్టెల యిల్లు, సమృద్ధియైన ఆహారము |
| 8. యూదా | - | స్తుతి |
| 9. ఎఫ్రాత | - | ఫలవంతమైన ప్రదేశం |

10. ఎఫ్రాయిము - రెండంతల ఫలము

11. మోయాబు - తండ్రి ఎవరు ?

రూతు నయోమిలు - సంతృప్తి మాధుర్యము అను అర్థములు గల పేర్లు కలవారు గనుక ఈ గ్రంథములో దేవుని బిడ్డలు ఎట్లు సంతృప్తిని, మాధుర్యమును పొందగలరో చూడగలము.

ఈ గ్రంథమందు క్రింద కనబరచిన 7 ప్రశ్నలు కలవు. వాటి జవాబులను ధ్యానించగలరు.

1. రూతు 1:11-13 నయోమి - నా కుమార్తెలారా మీరు మరలుడి నాతో కూడా రానేల ? మిమ్మును పెండ్లి చేసికొనుటకై యింక కుమారులు నా గర్భమున ఉందురా ? ....... మీరు కనిపెట్టుకొందురా ? ......పురుషులు లేక ఒంటరికత్తెలై యుందురా ?

2. బోయజు - ఈ చిన్నది ఎవరిది ? రూతు 2:5.

3. ఆమె - ఏమి తెలిసి పరదేశినైన నా యందు లక్షముంచునట్లు నీకు కటాక్షము కలిగెను ? రూతు 2:10.

4. ఆమె అత్త - నేడు నీవెక్కడ పనిచేసితివి ? ఎక్కడ ఏరుకొంటివి ? రూతు2:19.

5. అతడు - నీవెవరవు ? రూతు 3:9

6. అత్త - నా కుమారి నీ పని యెట్లు జరిగెను. రూతు 3:16.

7. అత్త - యిది ఏలాగు జరుగునో ? నీకు తెలియు వరకు ఊరకుండుము. రూతు 3:18.

# రూతు మొదటి అధ్యాయము

వచనముల విభజన 5+5+4+4+4 = 22వ.

విభజన : 1-5వ మోయాబులో నయోమి కుటుంబము.

6-10వ మనస్సు కుదిరిన నయోమి.

11-14వ మనస్సు కుదరని ఓర్పా - నయోమి ఉపదేశము

15-18వ మనస్సు కుదిరిన రూతు

19-22వ మాటలు మారిన నయోమి, రూతులు

## 1-5వ. మోయాబులో నయోమి కుటుంబము

న్యాయాధిపతులు, రక్షకులు ఏలిన కాలములో అనేక పర్యాయ ములు దేవుడు వారిని శిక్షించి, విడిపించిననూ " ప్రతివాడునూ తన తన ఇష్టాను సారముగా ప్రవర్తించుచూ వచ్చిరి " అని న్యాయాధిపతులు 21:25లో వ్రాయబడియున్నది.

1. ఎలీమెలెకు నయోమిలు కూడా తమ ఇష్టానుసారముగా ప్రవర్తించారు. ఎలీమెలెకు అనగా " దేవుడు నా రాజు " అని అర్థం. కీర్తన 144:15 - యెహోవాకు దేవుడుగా గల జనులు ధన్యులు. దేవునిని రక్షకునిగా అంగీక రించిన వ్యక్తికి, కుటుంబానికి ఎలీమెలెకు సాదృశ్యము.

2. ఆయన రాజరికాన్ని ఆయన అధికారాన్ని అంగీకరించిన వారు యూదా బెత్లెహేము వారైన ఎఫ్రాతీయులు. అనగా దేవునిని స్తుతించుచూ బెత్లెహేములో సమృద్ధియైన ఆహారమును అనగా ఆత్మీయ ఆహారమైన వాక్యమనే ఆహారం భుజించుచూ సమృద్ధి కలిగి సహవాసము నందుండిన వారు ఎఫ్రాతీయులు.

ఎఫ్రాతా అనగా ఫలవంతమైన ప్రదేశము. ఆదేశము నందు వారికి 1.కిల్యోను; 2. మహ్లోను అను ఇరువురు కుమారులు కలిగియుండిరి. కిల్యోను అనగా క్షీణిత అని అర్ధము. మహ్లోను అనగా రోగము అని అర్థం. దినములు గడచిన కొలది వారి ఆత్మీయ జీవితములో క్షీణత ప్రవేశించిననూ వారు దిద్దుకోలేదు. అందుచే దేవుడు వారికి క్షీణత (బలహీనత) అను అర్థమిచ్చు కుమారుని ఇచ్చెను. ఇంకనూ దిద్దుకొనక ఉన్నందున క్షీణత ముదిరి రోగము కలిగినట్లు రోగము అను అర్థమిచ్చు మరొక కుమారుని వీరికి అనుగ్రహించెను.

1 కొరింథీ 11:29,30 " ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు. ఇందువలననే మీలో అనేకులు బలహీనులును రోగులునైయున్నారు; చాలామంది నిద్రించు చున్నారు."

ఈ విధముగా వ్రాయబడినందున ఈ కుటుంబములో క్షీణత రోగము కలిగినను వారు దిద్దుకోనందున ముందుగా ఎలీమెలెకు తదుపరి మహ్లోను కిల్యోనులు మరణించిరి. దేశములో పరీక్షగానూ, శిక్షగానూ, కరువులు కలుగును. ఆదికాండము 12:10లో అబ్రహామును పరీక్షించుటకు కరువు కలుగగా అబ్రహాము కనాను నుండి ఐగుప్తుకు వెళ్ళెను. దేవుడు ఈ కుటుంబమును పరీక్షింపగోరెను. కానీ వీరు బెత్లెహేమును విడిచి మోయాబునకు వెళ్ళిరి. దేవుడు శిక్షగా కూడా కరువులను పంపించును. 2 సమూయేలు 21:1లో - దావీదు కాలమున మూడు సంవత్సరములు విడువకుండా కరువు కలుగగా దావీదు యెహోవాతో మనవి చేసెను. అందుకు యెహోవా ఈలాగున సెలవిచ్చెను: సౌలు, గిబియోనీయులను హతము చేసెను గనుక అతనిని బట్టియు, నరహంతకులగు, అతని ఇంటివారిని బట్టియు శిక్షగా ఈ కరవు కలిగెను. 2 సమూయేలు : 24:10లోనూ; 2 దిన వృత్తాంతములు

7:13లోనూ; యిర్మీయా 14:1,7 లోనూ చూడగలము. దేవునికి మొరపెట్టిన దేవుడు జవాబు ఇచ్చువాడు. పైగా ద్వితీయోపదేశకాండము 6:3లో కనాను పాలు తేనెలు ప్రవహించు దేశము అనియు ద్వితి : 8:9వ వచనములో కరువు అనుకొనకుండా ఆహారమును భుజించు దేశము అనియు వ్రాయబడినది.

యెహోవా నిన్ను నిత్యమూ నడిపించును. క్షామకాలమున ఆయన నిన్ను తృప్తి పరచి నీ ఎముకలను బలపరచును. నీవు నీరుకట్టిన తోటవలెను ఎప్పుడూ ఉబుకుచుండు నీటి ఊటవలెను ఉండెదవు. (యెషయా 58:11) రూతు 1:21లో " నేను సమృద్ధి గలదాననై వెళ్ళితిని " అను మాట ప్రకారము దేవుడు సమృద్ధిని ఇచ్చిననూ ఈ కుటుంబము బెత్లెహేమును విడిచి మోయాబుకు వెళ్ళుట వీరి ఆత్మీయ పతనానికి కారణంగా చూడ గలము. పైగా మోయాబుకు వెళ్ళుట ఎంత మాత్రం సమంజసం కాదు. ద్వితీ 23:3 ప్రకారం "అమ్మోనీయుడుగాని, మోయాబీయుడేగాని యెహోవా సమాజములో చేరకూడదు. కావున ఈ కుటుంబం మోయాబుకు వెళ్ళుట ఎంతో పొరపాటు. 1 రాజులు 11:7 ప్రకారం మోయాబీయులు కెమోషు అను విగ్రహాన్ని పూజించు వారు. దేవుడు నా రాజు అని అర్థము కలిగిన కుటుంబము, నిజదేవుడైన యెహోవాను మరచి దేవత విగ్రహమును పూజించు జనాంగములోకి వెళ్ళుట రెండవ తప్పు. సొలొమోను తన భార్యలైన మోయాబు స్త్రీలను బట్టి విగ్రహారాధన చేసి వాటికి బలిపీఠమును కట్టించగా తన మనస్సును దేవుని వైపు నుండి తొలగిపోయెనని 1 రాజులు 11:10 నందు చూడగలము.

కీర్తన 83:4 ప్రకారం " వారు (మోయాబీయులు) ఇశ్రాయేలను పేరు ఇకను జ్ఞాపకము రాకపోవునట్లు జనముగా నుండకుండ వారిని సంహరింతము రండని చెప్పు కొనుచున్నారు." దేవుని బిడ్డలను సంహరించుటకు పూనుకొనిన వారు కనుక వారి యొద్దకు వెళ్ళుట మరణమును ఆహ్వానించుటయే.

అందువలన ఎలిమేలెకు కిల్యోను మహ్లోను ముగ్గురు ఆ దేశములో చనిపోయి కుటుంబ మంతయు పతనమైనట్లు చూడగలము. మోయాబు అనగా తండ్రి ఎవడు అని అర్థం. క్రమమైన తండ్రిలేనివారు. అవమానకరమైన జనాంగములో నివసించుటకు వెళ్ళిరి. అక్కడ నుండి తిరిగి రాక కొన్ని సంవత్సములు నిలిచివుండినందున వారి ఆత్మీయ జీవితంలో దిద్దుబాటు జరగలేదు అని గమనించగలం. కీర్తన 50:17లో దిద్దుబాటు నీకు అసహ్యము కాదా ! నీవు నా మాటలను వెనుకకు త్రోసివేసె దవు. దేవుని మాటకు విధేయత చూపి దిద్దుకొనని కారణముగా 1 కొరింథీ 11:31 ప్రకారం ఎలీమెలెకు మరణించెను.

ఎలిమెలెకు బ్రతికినంతకాలము కుమారుల వివాహము జరగనందున ఎలిమెలెకు వివాహమాడు విధమును కుమారులను హెచ్చరించినట్లు తలంచ గలము. ఎలిమెలెకు తదుపరి ఈ వివాహములో నయోమి ప్రమేయమున్నట్లుగా కూడా చూచుట లేదు.

రూతు అనగా సౌందర్యం అను అర్థం కల్గినందునను ఓర్పా అనగా జాలు అను అర్థం కలిగినందునను వెంట్రుకల అందము, శరీర సౌందర్యములను బట్టి కుమారులు ఇరువురు వివాహమాడినట్లు తలంచగలం.

ఆది 24:3-7 " నేను ఎవరి మధ్య కాపురమున్ననో ఆ కనానీయుల కుమార్తెలలో ఒక దానిని నా కుమారునికి పెండ్లిచేయక, నా స్వదేశములో వున్న నా బంధువుల యొద్దకు వెళ్ళి ఇస్సాకను నా కుమారునికి భార్యను తెచ్చునట్లు ఆకాశము యొక్క దేవుడును భూమియొక్క దేవుడునైన యెహోవా తోడని నీ చేత ప్రమాణము చేయించెదననెను."

ఇస్సాకు వివాహ సందర్భముగా కనానీయులను నా కుమారునికి వివాహం చేయను అను తీర్మానం కనబడుచున్నది. ఈ కుటుంబములో సంఖ్య 36:8 దేవుడిచ్చిన ఆజ్ఞ ప్రకారం యూదా గోత్రికులనే వివాహము చేసుకొనవలె

నని వీరు తలంచినట్లు కనబడదు. వివాహమైన పిదప కిల్యోను, మహ్లోను చనిపోయిరి.

మోయాబురాండ్రు తమ దేవతల బలులకు ఇశ్రాయేలీయులను పిలువగా భోజనము చేసి వారి దేవతలకు ఇశ్రాయేలీయులు నమస్కరించి నందున యెహోవా కోపము వారి మీద రగులుకొనెను. కాబట్టి మోషే న్యాయాధి పతులను పిలిపించి బయల్పెయోరుతో కలిసికొనిన తన వశముతో వారిని చంపవలెనని చెప్పెను. సంఖ్యా 25:1-5.

రూతు, ఓర్పాలు కిల్యోను మహ్లోనులను తమ దేవతల బలులకు తీసికొనిపోగా వారు భోజనము చేసి యుండవచ్చును. సంఖ్య 25:1-5 ప్రకారం మహ్లోను, కిల్యోను చనిపోయినట్లుగా చూడగలం.

పది సంవత్సరములు అచ్చట వారు నివసించుట దేవుడు మహ్లోను, కిల్యోనులను పరీక్షించిన సంవత్సరాలుగా మనం చూడగలం. ప్రక.2:10 " ఇదిగో మీరు శోధింపబడునట్లు అపవాది మీలో కొందరిని చెరలో వేయింప బోవుచున్నాడు. పది దినములు శ్రమ కలుగును. మరణము వరకు నమ్మకముగా ఉండుము.

పది సంవత్సరములు అయిన పరీక్ష సమయంలో దేవుడు వారిని సంహ రించాడు. పై ఐదు వచనములలో ఎలిమెలెకు కుటుంబ జీవితంలో ప్రక2,3 అధ్యాయములలో వున్నటువంటి అనుభవము చూడగలము.

1-5వ. వరకు వున్న అనుభవాలు ప్రకటన 2,3 అధ్యా. ఉన్న సంఘము లకు పోల్చి ధ్యానించవచ్చు.

1. ఎఫెసు సంఘ అనుభవం అనగా ప్రారంభంలో అన్ని విషయములలోను చక్కగా ఉండి తదుపరి మొదట వుండిన ప్రేమను వదలుట (ప్రకటన

2:4) ఎలిమెలెకు కూడ ప్రారంభంలో చక్కగా వున్నాడు, ఆ ప్రేమను విడచుట బట్టియే మోయాబుకు వెళ్ళు తలంపు కల్గినది.

2. రాజైన దేవుని విడిచి మోయాబీయుల దేశమునకు వెళ్ళుట పెర్గమ సంఘ అనుభవం. ప్రకటన 2:12లో వున్నట్లు సాతాను సింహాసనమున్న చోట నివాసము చేసిరి.

3. ఇశ్రాయేలీయులు తమ గోత్రములోనే వివాహము ఆడాలని సంఖ్య 36:8లో వ్రాయబడియున్నది. ద్వికా 23:3 ప్రకారముగా మోయాబీయుడు యెహోవా సమాజంలో చేరకూడదు. వారిలో పదియవ తరము వారైనను ఎన్నడు యెహోవా సమాజములో చేరకూడదు. కాని మహ్లోను, కిల్యోను మోయాబు రాండ్రను వివాహమాడుట ప్రక. 2:20 ప్రకారము తుయతైర సంఘము యెజెబెలు అను స్త్రీని వుండనిచ్చుటతో సమానము కనుక ఈ వచనము తుయతైర సంఘ అనుభవము సూచించుచున్నది.

4. మహ్లోను, కిల్యోనులు చనిపోవుట ప్రక. 3:1,2 ప్రకారము - నీ క్రియలను నేనెరుగుదును ఏమనగా, జీవించుచున్నావన్న పేరు మాత్రమున్నది గాని నీవు మృతుడవే. నీ క్రియలు నా దేవుని యెదుట సంపూర్ణమైనవిగా నాకు కనబడలేదు గనుక జాగరూకుడవై, చావనైయున్న మిగిలిన వాటిని బలపరచుము. ఇది సార్దిస్ సంఘ అనుభవం.

## (6-10) వచనములు : " మనస్సు కుదిరిన నయోమి "

6,7వ - యెహోవా తన జనులను దర్శించెను అను వార్త విని బెత్లెహేముకు ప్రయాణము అవుట ప్రక. 3:8 ప్రకారము తలుపు నీ యెదుట తీసియుంచి వున్నాను అని చెప్పబడిన ఫిలదెల్ఫియ సంఘకాలమును సూచించుచున్నది. యిర్మీయ 3:1 అధ్యాయములో తొలగిపోయిన భార్యను పురుషుడు తిరిగి

రమ్మనట్లు ఇశ్రాయేలు వారిని తన యొద్దకు తిరిగి రమ్మని యెహోవా ఆహ్వానించుచున్నాడు. యోవేలు 2:14 ప్రకారము తిరిగిన వారికి దేవుడైన యెహోవా దీవెన అనుగ్రహించును. ఆది 13:3లో కరువును బట్టి ఐగుప్తుకు వెళ్ళిన అబ్రహాము తాను మొదట బలిపీఠము కట్టిన స్థలమునకు వచ్చి ప్రార్థన చేయగా దేవుడు ఆయనను దీవించినట్లుగా చూడగలము.

1 రాజులు 10:9 " నీ యందు ఆనందించి నిన్ను ఇశ్రాయేలీయుల మీద రాజుగా నియమించిన నీ దేవుడైన యెహోవాకు స్తోత్రము కలుగును గాక. యెహోవా ఇశ్రాయేలీయులందు శాశ్వత ప్రేమయుంచెను. గనుక నీతి న్యాయములను అనుసరించి రాజకార్యములను జరిగించుటకు ఆయన నిన్ను నియమించెను." యిర్మీయా 31:3, యోహాను 13:1లో దేవుని ప్రేమ శాశ్వతమైనదని, అంతము వరకు ఉండునని ఉన్నది. హెబ్రీ 13:5 ఈ సారాంశమునే గమనించగలము. మోయాబులో నయోమి తన యిద్దరు కుమారులతో జీవించుచుండగా కోడండ్లు భర్తల పట్ల దయ చూపుచు, అత్తపట్లను దయచూపినట్లు 8వ వచనము నందు గమనించగలము. కానీ 20,21వ వచనము ప్రకారము దేవుడు చాలా దుఃఖమును, బాధను కలిగించి, చావును కలిగించి రిక్తురాలునుగా చేసి విరుద్ధముగా సాక్ష్యము పలికెను. కాని దేవుడు తన శాశ్వత ప్రేమను బట్టి దర్శించినందున నయోమి ఏ మాత్రమును మోయాబులో వుండుటకు యిష్టపడక బెత్లెహేమునకు వెళ్ళుటకు, చివరకు దయ చూపించిన కోడండ్రను విడిచి వెళ్ళుటకు మనస్సును కుదుర్చుకున్నది.

8,9,10వ - నయోమి యెహోవా దయను కనుగొనినట్లుగా గమనించగలము. నిజముగా ఆయన దయ ఎంతో విలువైనది. దయ అనగా ఆయన ప్రేమ అని లేఖనములలో చూస్తున్నాము. ఈ వచనమునందు రూతు,